# నవభూమి

## నల్లగొండ అనుబంధం

14 అక్టోబర్,2024 సోమవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in




# కొండారెడ్డిపల్లిలో సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం



**కల్వకుర్తి,అక్టోబర్ 13,(నవభూమి న్యూస్** కల్వకుర్తి ప్రతినిధి):–తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి దసరా పండగనుఆయన స్వగ్రామమైన నాగర్కర్నూల్ జిల్లావంగూర్ మండలం కొండారెడ్డిపల్లిలో ఆనందోత్సాహాల మధ్య జరుపుకొన్నారు. ఈసందర్భంగా శనివారం ప్రత్యేక హెలీకాప్టర్లో తన స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి చేరుకున్న ఆయన ముందుగా ఓపెన్టాప్ జీపులో అందరినీ పలకరిస్తూ ఉండగా, రంగురంగుల బతుకమ్మలతో, గజమాల తో, పూలవర్షం కురిపిస్తూ గ్రామస్తులు, అధికారులు,ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామపంచాయతీ కార్యాలయం ముందర ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు రూ.45 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక పశు వైద్యశాల,రూ.58 లక్షలతో నిర్మించిన బీసీకమ్యూనిటీ హాల్,రూ. 55 లక్షలతో అత్యాధునికంగా నిర్మించిన యాదయ్య స్మారక గ్రంథాలయ భవనాన్ని,రూ .72లక్షల తో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్నిప్రారంభించారు. కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేయడంతో పాటు,కొండారెడ్డిపల్లిలో భూగర్భ మురుగు నీటి పైప్లైన్ నిర్మాణం,మురుగునీటి శుద్ధి కేంద్రం,అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.18 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పనులకు ు గ్రామంలో రూ. 64 లక్షలతో అత్యాధునిక ప్రయాణ ప్రాంగణ నిర్మాణం, ప్రధాన రహదారి మీదుగా విద్యుత్తు దీపాలంకరణ పనులకు, రూ.32 లక్షలతో నిర్మించే చిల్డ్రన్ పార్క్, బహిరంగ వ్యాయామశాల నిర్మాణాలకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ భవన%శీ% ముందు మామిడి మొక్కను నాటారు.గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని హనుమాన్ ఆలయంకు చేరుకున్న ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి కి పూర్ణకుంభంతో పూజారులు స్వాగతం పలకగా.స్వామివారి దర్శించుకున్నారు.అనంతరం శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దసరా పండగ సందర్భంగా గ్రామశివారులోని జమ్మి చెట్టు దగ్గరికి చేరుకొని జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంట నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట శాసనసభ్యు లు చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ పాల్గొన్నారు

# దుష్టశిక్షణకు నేను సైతం..!

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్**

**బంగారు మైసమ్మ దేవాలయంలో ఘనంగా దసరా వేడుకలు**

**బంగారు మైసమ్మ ఆలయ ధర్మకర్త అందేమోహన్ ఆధ్వర్యంలో**


**రావణ దహనం - బాణాసంచా**

**షాద్ నగర్‌లో అంబరాన్ని అంటిన దసరా సంబరాలు**

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి** :దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం తాను కూడా ఎల్లప్పుడూ సిద్ధమేనని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. విజయదశమి వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం ఆవరణలో జరిగిన దసరా వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శ్రీ బంగారు మైసమ్మ ఆలయ ధర్మకర్త అందేమోహన్ సౌమ్య దంపతుల ఆధ్వర్యంలో జరిగిన దసరా సంబరాల్లో రావణ దహనం కోసం భారీ ఎత్తున బాణ సంచా కార్యక్ర వ ా ని ্ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం కోసం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు పట్టణ పుర ప్రముఖులు ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సంప్రదా యబద్ధంగా వేదమంత్రాల సాక్షిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రావణ దహన బాణసంచా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తు చేస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన దసరా వేడుకలను ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడారు. అనాదిగా సమాజంలో ఎక్కడ పోచట రాక్షసులు పడుతూనే ఉంటారని, వారి సంహారణ కోసం దైవం కూడా మానవ రూపం ధరిస్తుందని అన్నారు. కొన్ని సందర్భాలో చెడు జరుగుతున్న అంతిమ విజయం మాత్రం మంచిదే అవుతుందని అన్నారు. ప్రజలు సమాజంలో శాంతి సామరస్యాలతో జీవించాలని అప్పుడే మానవ జన్మ సార్థకం అవుతుందని అన్నారు. మంచి చెడు బేరీజు వేసుకొని ముందుకు సాగిన వాడే మంచి మార్గాన్ని అనుసరించగలమని అన్నారు. దుష్ట శిక్షణకు తాను ఎప్పుడు సన్నద్ధంగా ఉంటానని అన్నారు. మంచి కోసం పాటుపడడమే తన లక్ష్యమని దానికి ఎన్ని అవరోధాలు అడ్డువచ్చిన వాటిని జయించి ముందుకు చదువుతానని అన్నారు. నేటికీ సమాజంలో కొందరు రాక్షసుల ప్రవర్తిస్తుంటారని అలాంటి వారి పట్ల సమాజం జాగ్రత్తతో ఉండాలని అన్నారు. భగవంతుడు తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నియోజకవర్గంలో మంచి పనుల కోసం మంచు కోసం పాటుపడతానని అన్నారు. సాటి మనిషికి సాయం చేయాలన్న దృక్పథంతో ఉంటానని అన్నారు. ప్రజలకు ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆపదలో ఆదుకునేందుకు మానవత్వంతో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చిన నాడే లోక కళ్యాణం జరుగుతుందని అదే మన పూర్వీకులు నేర్పించారని గ్రంథాలు ఇతిహాసాలు కూడా చివరకు అవే చెబుతుంటాయని అన్నారు.

**శభాష్ అందె మోహన్.**

షాద్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అందే మోహన్ గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ బంగారు మైసమ్మ ఆలయాన్ని నిర్మించి ఎంతో పెద్ద ఎత్తున ఇక్కడ విజయదశమి వేడుకలు చేపడుతుండడం అభినందనీయమని అన్నారు. దసరా వేడుకల సందర్భంగా సాంస్కృతిక సంప్రదాయ కార్యక్రమాలు ఈ ఆలయం వద్ద చేపడుతూ అమ్మవారిని ప్రతిష్టించి నిత్యం ధూప దీప నైవేద్యాలు సమర్పిస్తున్న అందే మోహన్ భవిష్యత్తులో మంచి అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. చిన్నతనం నుండే ఆధ్యాత్మిక భక్తి అలవర్చుకొని ఆలయాన్ని నిర్మించి పదిమందికి ఆధ్యాత్మిక తత్వం వైపు నడిపిస్తున్న తీరు హర్షనీయమని అన్నారు. శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం వద్ద దేవీ నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించి దసరా సందర్భంగా ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టినందుకు అందేమోహన్ సౌమ్య దంపతులతో పాటు స్థానిక యువనాయకుడు పులిమామిడి రాజేష్ గౌడ్ తదితరులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.



# మిర్యాలగూడలో ఘనంగా విజయదశమి వేడుకలు

**మిర్యాలగూడ నవభూమి అక్టోబర్ 13:–** చెడుపై మంచి విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి వేడుకలను శనివారం మిర్యాలగూడ పట్టణ, పరిసర గ్రామాలలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. దసరా పండుగను సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని ప్రదాన ఆలయాలలో భక్తులతో సందడి నెలకొంది. సాంప్రదాయ దుస్తులతో కుటుంబ సమేతంగా ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. కొన్నిచోట్ల జమ్మి చెట్టుకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. దసరా పండుగ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణలో దసరా వేడుకలను నిర్వాహకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ మైదానంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియంలో సమితి ఆధ్వర్యంలో శనివారం రాత్రి వరకు సాగిన కార్యక్రమంలో రావణ దహనం నిర్వహించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాదినేని శ్రీనివాసరావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, జిల్లా నాయకులు బండారు కుశలయ్య, మిల్లర్స్ ఉపాధ్యక్షులు గంటా సంతోష్ రెడ్డి, రేపాల అంతయ్య, పైడిమర్రి నరసింహారావు, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పొదిల శ్రీనివాస్, టీ.అర్జున్, గాయం ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు డి.శేఖర్ రెడ్డి, శాగ జలంధర్ రెడ్డి, చిలుకూరు బాలు, చిలుకూరు రమాదేవి శ్యాం, ఉత్సవ సమితి అధ్యక్ష, కార్యదర్శులు ఎడవల్లి శ్రీనివాసరెడ్డి రాంబో, పురుషోత్తం రెడ్డి, పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డిఎస్పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి వేడుకలను పర్యవేక్షించారు.





## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బహుమతుల పంపిణీ



**గరిడేపల్లి–నవభూమి:** పొనుగోడు గ్రామములో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చామాకూరి ఆంజి గౌడ్ అధ్వర్యంలోబతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించగా అట్టి కార్యక్రమంలో పాల్గొన్న యువతులకు పమ్మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ గారీ నాయకత్వంలో బతుకమ్మ పండుగ ఖ్యాతి ఎల్లలు దాటిందన్నారు.అనునిత్యం తెలంగాణ అభివృద్ధి కొరకే పాటుపడిన వ్యక్తి కేసీఆర్ అన్నారు.అదేవిధంగా ప్రతి గడప నుంచి పాల్గొన్న ఆడపడుచులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి రాం సైదులు,గూడిపూరి ప్రసాద్,నందిపాటి వేణు,పంగా సందీప్,రాం మధు,శ్రీకాంత్, పాల్గొన్నారు

## ప్రొఫెసర్ సాయిబాబాకు నివాళులర్పించిన ప్రజాసంఘాల నాయకులు



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 13:–** అండర్ సెల్ నిర్బంధంలో కూడా చావును నిరాకరిస్తున్నాను అని విల్ పవర్ తో పీడిత ప్రజలకు స్ఫూర్తినిచ్చిన ప్రజా మేధావి చక్రాల కుర్చీ మీద కూర్చున్న వికలాంగుడు రాజ్యాన్ని ఎదిరించిన సాహసి మన కాలపు హీరో కామ్రేడ్ సాయిబాబాకు ఆదివారం సాయంత్రం స్థానిక ఎన్ఎస్పి కాంపులోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద పౌర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

ప్రొఫెసర్ సాయిబాబా ఈ నెల 12న అమరత్వం పొందారు. ఇందుకు పోలీస్, రాజ్యం, న్యాయ వ్యవస్థల కారణమని వారు ఆరోపించారు. ప్రొఫెసర్ సాయిబాబాకు శ్రద్ధాంజలి, నివాళులర్పిస్తూ మిర్యాలగూడ అమరవీరుల స్థూపం వద్ద పౌర ప్రజా సంఘాల కన్వీనర్ పోస్టల్ నాయకులు, బీసం రామయ్య, డిటిఎఫ్ నాయకులు గణేష్, యుటిఎఫ్ నాయకులు బక్కా శ్రీనివాసాచారి, ఎ.చిన్న వెంకన్న, జన విజ్ఞాన వేదిక కె. సుదర్శన్. భారత్ బచావో నేత ఉదయ, విద్యావంతుల వేదిక అధ్యక్షుడు అంబటి నాగయ్య, కుందా శ్రీనివాస్, డేగ విటీ, రాముడు, సిఐటీయు నాయకులు పి.సత్యనారాయణరావు, ఎల్ఐసి నాయకులు అమృతయ్య, ఎం.వెంకటేశ్వర్లు, బిక్షమయ్య, ప్రజాస్వామ్య పరిరక్షణ నాయకులు ఎం.ఎ. ఖాదర్, ఎండీ. సాజిద్ పాల్గొన్నారు

## గరిడేపల్లి మండలానికి ప్రతిష్టాత్మకమైన ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు

**గరిడేపల్లి–నవభూమి:** ఇంటిగ్రేటెడ్ స్కూల్ నియోజకవర్గం మన మండలంలోని గడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మంజూరు కావడం ఎంతో శుభ పరిణామం అందరూ హర్షించదగ్గ విషయం. 200 కోట్లతో నిర్మాణం చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది ఇలాంటి స్కూలు మన మండలంలో ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించిన మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ఎంతో అభినందనీయులు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల మన మండలానికి మంజూరైన సందర్భంగా గరిడేపల్లి మండల ప్రెస్ క్లబ్ తరఫున మంత్రి గారికి ప్రత్యేకమైన శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము

## సాయిబాబాది ముమ్మాటికీ హత్యనే

### మట్టి మనిషి పాండురంగారావు

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 13:–**నేను చావును నిరాకరిస్తున్నాను అన్న సాయిబాబాను రాజ్యంతో కలిసి చంపేసామని తెలంగాణ మట్టిమనిషి వెనేపల్లి పాండురంగారావు అన్నారు. సోషల్ మీడియాలో ఆయన తన ఆవేదన వ్యక్తం చేస్తూ తాను చనిపోతాడు ఆరోగ్యం బాగాలేదని గత పదేళ్లుగా వసంత చెబుతూనే వుందన్నారు.అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పార్టీలు మనందరం కలిసి చంపేశామన్నారు.చనిపోతాడని తెలిసి. జరిపిన కుట్ర. ఈ కుట్రలో అందరం బాగస్వాములమేనన్నారు.సాయిబాబా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. జాతుల సమస్యల మీద విస్తృతంగా పని చేశారన్నారు. గొప్ప మేధావి విద్యావంతుడు, బహుముఖ ప్రజ్ఞశాలి,బాహుభాషా పండితుడు, ఉద్యమం పత్రికా సంపాదకుడు,అన్ని ఆస్తిత్వ ఉద్యమాలకు వెన్ను ధన్నుగా నిలిచాడన్నారు.నల్లగొండ జిల్లాతో ఎంతో అనుబంధం వుందన్నారు. గతం లో ఉద్యమం పని మీద మిర్యాలగూడ మండలం ఆలగడపలో గడిపాడన్నారు. ఇప్పుడు కూడా ఆరోగ్యం బాగు కాగానే మళ్ళీ ఆలగడప కు రావాలనుకున్నాడన్నారు.ఆయన సోదరి భవాని పీపుల్స్ వార్ పార్టీలో నల్గొండ జిల్లా సభ్యురాలిగా పనిచేసి నాంపల్లి మండలం పసునూరు దగ్గర బూటకపు ఎదురుకాల్పుల్లో మరణించిందన్నారు. సాయిబాబా కాళ్ళు పూర్తిగా లేకున్నా తన కళ్ళు గొంతు లేనివాళ్లకు ఇచ్చాడన్నారు. శరీరం అంతా రోగాల మయమైనా ప్రజల గాయాల గురించే రాసాడు మాట్లాడాడు. బతికి వున్నప్పుడు కూడా తన శరీరాన్ని పూర్తిగా ప్రజలకే అర్పించాడని తన మరణ శరీరాన్ని కూడా వైద్య విద్యార్థులకు ఇవ్వమన్నాడన్నారు. సాయిబాబా వీరుడు ఎవరికి లొంగలేదు, శరీరం అష్ట వంకర్లు పోయినా దేనికి వంగలేదు.సాయిబాబాను కోల్పోవడమంటే మనల్ని మనం కోల్పోవడమే.జోహార్ సాయిబాబా. సాయిబాబా ఆలోచనలు వర్ధిల్లాలన్నారు.



## ఎంసిపిఐయు ఆధ్వర్యంలో ఓంకార్ వర్ధంతి సభ కరపత్రాల ఆవిష్కరణ

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 13:**–నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎంసిపిఐయు వ్యవస్థాపక నేత మద్దికాయల ఓంకార్ 16 వర్ధంతి సభ జయప్రదం చేయాలని ఆదివారం కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ నాటి ఉమ్మడి నల్లగొండ జిల్లా నేటి సూర్యపేట జిల్లా ఆత్మకూరు మండలం ఏపూరి గ్రామంలో జన్మించి తన 14వ ఏటనే గ్రామంలో భూస్వాములు నైజాం పాలకులు చేస్తున్న దోపిడీకి వ్యతిరేకంగా వెట్టిచాకిరి బానిసత్వానికి మహిళలపై సాగిస్తున్న దారుణ అకృత్యాలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభలో చేరి గెరిల్ల శిక్షణ పొంది సభ్యుడిగా దల నాయకుడిగా ఏరియా దల కమాండర్ గా నైజాం, రజాకర్ భూస్వామ్య శక్తుల ఆగడాలపై మడమ తిప్పని పోరాటం చేసిన వీర తెలంగాణ విప్లవ యోధుడు ఓంకార్ అన్నారు. 1984 నుండి వ్యవస్థాపక నేతగా అమరత్వం పొందే అంతవరకు ఎంసిపిఐయు పార్టీ నిర్మాణంలో ముందుండి పనిచేసిన గొప్ప నాయకుడన్నారు. ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై అక్టోబర్ 17న వరంగల్ జిల్లా మచ్చ పురంలో ఓంకార్ స్థూపం వద్ద జరిగే సభను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, జిల్లా నాయకులు భరత్, కిరణ్, జ్యోతి, పద్మ, మహేష్, కార్తీక్, సందీప్, మౌనిక పాల్గొన్నారు.



## శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 13:–** కనకదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు 9 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సతీసమేతంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ బత్తుల మాధవి మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు చోట్ల అమ్మవారిని ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సంతోష్ నగర్లోని మండపంలో పూలమాలలు, శాలువాలతో వారిని ఎం. అమృతరెడ్డి, ఇందిరా సన్మానించారు అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, టీ.అర్జున్, పొదిల శ్రీనివాస్, గుడిపాటి సైదులుబాబు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు సన్మానం

### మాజీ ఎంపీటీసీ సభ్యులు జూలకంటి వెంకట్‌లి రెడ్డి



**పెన్ పహాడ్ అక్టోబర్ 13 ( నవ భూమి ):** మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాలలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన గ్రామ యువకుల సన్మాన కార్యక్రమం మడ్డి అంజిబాబు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నూతన ఉద్యోగులైన గుడిపూరి రామాంజనేయులు, గండు సతీష్, విలాసకవి సాయిరాం, మర్రిపల్లి సీతారాములు, మర్రిపల్లి ఉమేష్, మునగలేటి జానయ్య, గొబ్బి పద్మ లను ఎంపీటీసీ సభ్యులు జూలకంటి వెంకట్ రెడ్డి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని యువత విద్య ఉద్యోగం వైపు మరలడానికి గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఇప్పటివరకు గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారు గ్రామంలోని విద్యార్థులకు తగిన సూచనలు అందించి మరింత మందిని ఉద్యోగులుగా తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూలకంటి శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సత్తిరెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ కొండమీది వెంకన్న, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి,గుర్రం లక్ష్మారెడ్డి లవకుశ రెడ్డి,గుడిపూడి వీరయ్యగౌడ్ బాలకృష్ణ, ఎల్లయ్య, గుడిపూరి శ్రీనివాస్,సైదిరెడ్డి ,సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రొ.సాయిబాబా మృతికి బీజేపీ ప్రభుత్వం బాధ్యత వహించాలి

### సాయిబాబా మృతికి కేవీపీఎస్ ప్రగాఢ సంతాపం

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 13**:–మానవ హక్కుల కార్యకర్త, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ మేధావి సంపూర్ణ వికలాంగుడైన ప్రొఫెసర్ సాయిబాబాను పదేళ్లు తప్పుడుఅభియోగాలపై జైల్లో నిర్బంధించిన నిరంకుశ మతోన్మాద బీజేపీ పాలనవల్లే ఆయన అకాల మరణం చెందాడని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) /నల్లగొండ జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు రెముడాల పరశురాములు అన్నారు .

అక్టోబర్ 12న హైదరాబాద్ నిమ్స్ లో తుది శ్వాస విడిచిన ప్రొఫెసర్ సాయిబాబాకు కేవిపిఎస్ ప్రఘాడ సంతాపం ప్రకటిస్తూ ఆయన మరణం భావి భారత్ కు తీరని లోటని పరశురాములు అన్నారు.

సంపూర్ణ వికలాంగుడైన సాయిబాబాను పదేళ్ల పాటు నిర్బంధించిందన్నారు. ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించిన కనీస మానవీయతను మోడీ ప్రభుత్వం చూపించలేదన్నారు తర్వాత నిర్దోషి అని తీర్పు వచ్చిందన్నారు. ఆయన చావుకు మోడీ ప్రభుత్వం బాధ్యత వహించాలని చెప్పారు. నిర్దోషిగా చివరకు న్యాయస్థానం తీర్పు ద్వారా విడుదలైన

అప్పటికే ఆరోగ్యం దెబ్బతిన్నదన్నారు. సమ సమాజం కోసం ఆయన కన్న కలలను సాకారం చేయడానికి నేటి తరం కృషిచేయడం ద్వారా ఆయన ఆశయాలు నెరవేర్చాలని పేర్కొన్నారు. ఆయన మృతికి కేవీపీస్ నల్లగొండ జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## ధనలక్ష్మి అవతారంలో అమ్మవారు



**నాగార్జునసాగర్(నందికొండ):నవభూమి ప్రతినిధి,** అక్టోబర్ 13బినాగార్జునసాగర్ పైలాన్ టీఎస్ జెన్కో నైన్ హెచ్ కాలనీ ఆవరణలో శరన్నవరాత్రి లో భాగంగా ధనలక్ష్మి అవతారంలో అమ్మవారికి అలంకరించిన పట్టు చీరను విజయదశమి రోజున వేలంపాటలో కైవసం చేసుకున్న సిహెచ్ సాయికృష్ణ సీనియర్ జర్నలిస్ట్ కీ టిఎస్ జెన్కో సూపరిండెంట్ ఇంజనీర్ రఘురాం దంపతుల చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీఎస్ జెన్కో సూపరిండెంట్ ఇంజనీర్ రఘురాం మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా పండుగ అన్నారు. ఎల్లవేళలా ప్రజలందరు సంతోషంగా ఉండే విధంగా చూడాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు మరియు అశేష భక్తులు పాల్గొన్నారు.

## కనకదుర్గా శరన్నవరాత్రులు ముగింపు శోభాయాత్ర





మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 13:- మిర్యాలగూడ పట్టణంలో రాజస్థానీయుల ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. ముగింపు వేడుకలలో భాగంగా శోభాయాత్ర నిర్వహించారు, రాజస్థాన్ వాసులు పాల్గొన్నారు. మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రుల మహోత్సవములు అంగరంగ వైభవంగా జరుపుకొని ఆదివారం శ్రీ కనకదుర్గ అమ్మవారి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యాద్గారుపల్లి గ్రామంలో పురవీధులంట అమ్మవారి శోభయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారు 9 రోజులపాటు శరన్నవరాత్రులు జరుపుకుని గ్రామ ప్రజలందరికీ అమ్మవారు దర్శనమిచ్చారు. శరన్నవ్రతలకు అమ్మవారి శోభయాత్రకు ఆర్థికంగా వస్తురూపెన సహకారం చేసిన దాతలు అందరికీ శ్రీ కనకదుర్గమ్మ వారు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు కల్పించాలని వారన్నారు. శోదయాత్రలో చందన బోయిన రమేష్, గోలి అంజి, దుండిగాల శివ, దయాకర్, బంటు రేణుక, బంటు దేవి వరప్రసాద్, చంద్రబోయిన రేణుక, శివ, మోహన్, కాశి, సుజాత, వెంకన్న, పుల్లయ్య, రమేష్, పచ్చిపాల వెంకన్న, చింటూ, రాము, రవీందర్, లింగయ్య, రమేష్ రెడ్డి మహేందర్ రెడ్డి వెంకట్రెడ్డి పాల్గొన్నారు.

## సంబురంగా దసరా



తెలంగాణ సంస్కృతి వైభవానికి ప్రతీక విజయ దశమి వేడుక. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకల అనంతరం శనివారం ప్రజలు దసరా పండుగగా సంబురంగా జరుపుకొన్నారు. వివిధ ప్రాంతాల్లో ఉండే వారంతా పండుగకు తమ సొంతూళ్లకు రావడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామాలన్నీ సందడిగా కనిపించాయి. మరో వైపు పలు దేవాలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం శమీ వృక్షాన్ని పూజలు చేశారు. పట్టణాల్లో ప్రత్యేకంగా పాలపిట్ట దర్శనానికి ఏర్పాట్లు చేశారు. కుటుంబ సభ్యుల ఆత్మీయ ఆలింగనాలు, ఆశీర్వచనాలు, బంధుమిత్రుల అలయ్ బలయ్ అందరిలో ఆనందాలు నింపింది. పలుచోట్ల రావణాసుర వధ కార్యక్రమాలు నిర్వహించగా పెద్ద ఎత్తున జనం పాల్గొని పటాకులు కాల్చి, కేరింతలతో హోరెత్తించారు. వేడుకల్లో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. సూర్యాపేటలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దసరా వేడుకల్లో పాల్గొన్నారు.

## కులగణనకు రాష్ట ప్రభుత్వం జీఓ18 జారీ చేయడం హర్షనీయం సీఎం

### బిసీసీ సంక్షేమ సంఘం రాష్ట కార్యదర్శి లింగంగౌడ్

మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 13:–తెలంగాణ రాష్ట్రంలో వచ్చే 60 రోజుల్లో సమగ్ర కులగణన చేపట్టాలని ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబర్ 18 ను జారీ చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాటకు కట్టుబడి 60 రోజుల్లోనే కులగణన చేపట్టడానికి ప్లానింగ్ డిపార్ట్మెంట్ ను ఎంచుకోవడాన్ని స్వాగతిస్తున్నామని, బీసీల పోరాట విజయమన్నారు. సమగ్ర కులగణనకు జీఓ విడుదల చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి సమస్త బీసీ సమాజం తరపున ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో జరిగే కులగణను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

